ఫ్లైఓవర్ వంతెన నిర్మాణానికి సబ్ కలెక్టర్ స్థల పరిశీలన

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : 516 ఈ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా మండలంలోని కురిడి రైల్వే ట్రాక్ పైనుంచి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ రోడ్డు నిర్మించేందుకుగాను కురిడీలో సోమవారం అల్లూరి జిల్లా సబ్ కలెక్టర్ శౌర్యమన్ సోమవారం సందర్శించి స్థల పరిశీలన చేశారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా పట్టా భూములున్నా అర్హులైన గిరిజనులకు పరిహారం చెల్లిస్తామని సబ్ కలెక్టర్ తెలిపినట్లు స్థానిక గిరిజనులు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల రెవెన్యూ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతమే లక్ష్యం

బీజేపీ పాడేరు నియోజకవర్గం కన్వీనర్, ట్రై కార్ డైరెక్టర్ కృష్ణారావు

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా శ్రేణులు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ పాడేరు శాసనసభ కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు మన్యంలో పార్టీ బలోపేతం కోసం, సాదారణ, క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ వండ ఈశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మర్రి సాంబశివ, యువ మోర్చా అధ్యక్షులు దేపూరి సోమలింగం, కోశాధికారి వసుపరి శ్రీనివాస్, గిరిజన మోర్చా అధ్యక్షులు వంటరి చిన్నారావు, కార్యదర్శి మాతె లక్ష్మణ రావు,మర్రి శ్రీను,బొబ్బిలి సింహాచలం, రాంబాబు,పోటుకూరి వరుణ్ రాజ్, పోటుకూరి శ్రీను, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ గుర్తింపునకు అనుగుణంగా కాఫీ తయారు చేయాలి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : అరకు కాఫీ పంటకు అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని తదనుగుణంగా కాఫీని తయారు చేయాలని ఐటీడీఏ కాఫీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.అశోక్ కుమార్ చెప్పారు. మండలంలోని సో వ్వ పంచాయతీ సాగరవలస, గసభ పంచాయతీ గొందివలస, మొర్రి గుడ,సాగర పంచాయతీ గ్రామాల్లో ఆ శాఖ అధికారులు కాఫీ పంటల సేకరణ, ఐటిడిఏ, జీసీసీ కొనుగోలుకు ప్రకటించిన ధరలపై గిరిజనులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ జీసిసి కాఫీ పళ్ళుకు కిలో రూ 44లు, పార్చ్ మెంట్ కాఫీ రూ 285లు, చెర్రీ కాఫీ రూ 150లు చొప్పున ప్రకటించయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ ధరలకు అనుగుణంగా కాఫీ రైతులు విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాఫీ ఉద్యానవన అధికారి ఎస్ మత్స్యరాజు, ఫీల్డ్ కన్సల్టెంట్ లు, జీసిసి సిబ్బంది, లెజన్ వర్కర్లు, కాఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కర్రి గోడ రోడ్డు పనులు ప్రారంభించాలని గిరిజనులు ఆందోళన

విశాలాంధ్ర - అనంతగిరి : ప్రారంభంతోనే నిలిచిపోయిన రోడ్డు పనులు వెంటనే పున ప్రారంభించాలని పనులు జరగ కుండానే నిధులు స్వాహకు పాల్పడిన అధి కారులపై కఠిన సర్యయాలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యన కర్రి గోడ. కడరేవు గ్రామాలకు చెందిన గిరిజనులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అనంతగిరి మూడు రోడ్ల కూడలి వద్ద ప్రారంభమైన ఈ అందోళన మండల పరిషత్ కార్యాలయం వరకు కొనసాగింది రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించాలని. పనులు జరగ కుండా దుర్వినియోగం పాల్పడిన అధికారులపై సర్యలు తీసుకొవలని పలు నినాదాలు చేశారు అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి ని కుమార్ కలసి లిఖితపూర్వకంగా విన్నవించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక జడ్పిటిసి దీసరి. గంగరాజు మాట్లాడుతూ గుమ్మా పంచాయతీ పరిధి నిమ్మ ఊట నుండి కరిగోడ కడరేవుతో పాటు మరికొన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు 2018. 19 సంవత్సరంలో రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 20 లక్షలు ఎంజి ఎన్ ర్ఇ జిఎస్ పథకం ద్వారా నిధులు మంజూరు కాగా నిమ్మ ఊట గ్రామం నుండి ఒక కిలోమీటర్ వరకు రోడ్డు చేపట్టారని పనులు జరగకుండానే 75 లక్షలు దుర్వి నియోనికి పాల్పడాలని సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏళ్ళు గడుస్తున్న పనులు జరగకుండా నిలిచిపోయిన రోడ్డు పనులు తక్షణమే పున ప్రారంభించాలని. లేకుంటే కలెక్టర్ వద్ద వంట వార్పు కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ .నాగులు గుమ్మ పంచాయతీ జోన్ బాద్యులు కె. పూర్ణ. వార్డు మెంబర్ ఈ పెంటన గ్రామస్తులు వి.రాజరావు.వి. గంగరాజు. కె.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డు ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి : పాడేరు ఇంఛార్జ్ డీఎస్పీ వేణుగోపాల్

విశాలాంధ్ర - అనంతగిరి : నవంబర్: అరకు ఘాట్ రోడ్లో ప్రయాణం చేసేవారు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణం చేసి ప్రమాదాల నుంచి తప్పించుకోవాలని పాడేరు ఇన్చార్జి డిఎస్పి వేణుగోపాల్ సూచించారు. ఆదివారం నాడు మండల పరిధిలో ఎన్ ఆర్ పురం రహదారిలో మ్యాచ్ పికప్ బోల్తా పడి ఒకరు మృతి చెందగా 19 గాయాలు పాలయ్యారు. ఈ ప్రమాదం సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు పాడేరు ఇన్చార్జి డిఎస్పి వేణుగోపాల్ పాడేరు అదనపు రవాణా శాఖ అధికారి అనంతగిరి ఎస్సై డి శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రమాదం ఏ విధంగా జరిగింది అనే విషయం పరిశీలించి ఈ రహదారిలో ప్రయాణం చేసే వాహనదారులకు పలు సూచనలు చేశారు ముఖ్యంగా ఇటీవల ఎగువకొండపర్తి గ్రామంలో నూతనంగా వెలసిన అనంత వెంకటేశ్వర స్వామి ఆలయం కు భక్తుల రద్దీ పెరిగినందున వచ్చేవారు వాహనాల్లో ఎక్కువగా వస్తున్నారు అన్నారు. అత్యంత ఎత్తులో ఈ ఆలయం ఉండడం వల్ల రహదారి లో ఎక్కువగా మలుపులు ఉన్నందున వచ్చే వాహన దారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇరుకు అయినా రహదారి ఉండడం వల్ల వాహనదారుల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఆదివారం జరిగిన ప్రమాదం డ్రైవర్ నిర్లక్ష్యం కనిపిస్తుందని తెలిపారు అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి రహదారిని పరిశీలించారు. ఇదేవిధంగా భక్తుల రద్దీ ఉంటే రహదారి వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. డీఎస్పీ తో పాటు రవాణా శాఖ ఏవో శ్యాంబాబు ఆర్ఐ జగ్గాయమ్మ వీఆర్వో విజయమని వీఆర్ఏ మహేష్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా బాలకృష్ణ, సత్యనారాయణ

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : స్థానిక మండల కేంద్రంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వర రావు ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం మండల కార్యవర్గ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా పి హుస్సేన్, మండల అధ్యక్షుడిగా ఎస్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కే రాజారావు, కోశాధికారిగా ఎం మోహన్, ఉపాధ్యక్షులుగా ఎం.రామకృష్ణ, జి మల్లీశ్వరి, కార్యదర్శులుగా జి దుక్కు కే ప్రసాద్ పద్మనాభం సుందర్ ఏపీ రాము బి శ్రావణ్ కుమార్ లను ఎన్నుకోగా, యుటిఎఫ్ మాస పత్రిక కార్యదర్శిగా ఆర్.మల్లికార్జున్, మహిళ విభాగం కార్యదర్శిగా భూలక్ష్మి, సిపిఎస్ కన్వీనర్ గా లింగన్న తోపాటు ఆడిట్ కమిట్ సభ్యులుగా టీ కోగేశ్వరరావు, ఎం.సత్యనారాయణ, టీ.మేగనాథరాజు, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.బాబురావు, ఎస్ కన్నయ్య, ఎన్ నారాయణ, ఎస్.బాలకృష్ణ ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు చిట్టిబాబు మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ సంఘం అని, అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహ అనే సిద్ధాంతంతో పనిచేస్తుందని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో యుటిఎఫ్ ఎప్పుడు ముందుండి పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరావు మాట్లాడుతు యుటి ఏఫ్ అల్లూరి జిల్లాలో లక్షకు పైగా సభ్యత్వాలు కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో అసంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్తీక సోమవారం సంధర్బంగా మర్మోగిన శివాలయాలు

విశాలాంధ్ర - ఎటపాక : కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో శైవక్షేత్రాలు మారుమ్రోగు తున్నాయి. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. వెంకట రెడ్డిపేట, బుట్టాయిగూడెంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మహిళలు శివాలయాల్లో దీపాలు వెలిగించారు.

మౌలానా కృషితోనే నేడు జాతీయ విద్యా దినోత్సవం

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : భారత దేశపు మొట్ట మొదటి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్థాపించడానికి ఎంతో కృషి చేసారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మౌలానా జన్మ దినాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముస్లిం పెద్దలతో కలిసి ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పి0చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయన కృషిని గుర్తించడం ద్వారా ప్రతి ఏడాది వారి జన్మ దినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు.. మైనారిటీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కే. పద్మలత ఎపిఎంఐపి పిడి బి.ఎ. రహీం, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఆడిటర్ అహమద్ మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - సాలూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నవంబర్ 27,28,29,30 వ తేదీలలో విజయనగరం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 49 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి బి.రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాసభల పోస్టర్ ను అవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ దేశ వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సమస్యలను పరిష్క రించడంలో ముందుంటుందన్నారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్కు ఉందన్నారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో జరుపుకోవడం సంతోషకరమన్నారు. మహాసభలలో అధిక సంఖ్యలో విద్యార్థులు, యువకులు, మేథావులు పాల్గొని సభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలి

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ, 5లక్షలు చొప్పున మంజూరు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికె ఏమ్యూ) జిల్లా కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య డిమాండ్ చేశారు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,ఇంటి నిర్మాణం కోసం రూ 5లక్షలు చొప్పున మంజూరు చేయాలని గుమ్మలక్ష్మి పురం గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ పనులు దగ్గరకు వెళ్లి, సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘాం ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాలలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు, ఆయా ఇళ్ల స్థలాలు పట్టణానికి దూరంగా నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించడం వలన చాలామంది పేదలు స్థలాల పట్ల శ్రద్ధ చూపలేదని అన్నారు, ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆనాడే వైసీపీ ప్రభుత్వానికి చెప్పినప్పటికీ, ఖాతర చేయకుండా ప్రభుత్వం ముందుగా వెళ్ళింది, కాకి లెక్కలతో 32 లక్షలు మందికి పట్టాలి ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సముఖ ముగా చూపలేదని అన్నారు, పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు, ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని పేదలు ఎవరు కూడా ఇంటి నిర్మాణం చేపట్లేదు, వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు నిరుపయోగంగా మారాయి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు,కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి గారు అదే విధంగా హామీ ఇస్తూ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది, ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు గారి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే అయినప్పటికీ, సిమెంటు ఇటుక, ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగాయి కాబట్టి రూ5 లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణం మంజూరుకి చేయాలని డిమాండ్ చేశారు, పేదలకు ఇల్లు నిర్మాణానికి సిమెంటు ఇసుక ఇనుము కంకర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో గ్రామాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు,గత వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లేఔట్లను మార్పు చేసి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని రోడ్ల,విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ,నీటిపారుదల వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు, పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం రూ 5లక్షలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18 తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించే ఆందోళన కార్యక్రమంలో భాగంగా గుమ్మలక్ష్మ పురం మండలంలో కూడా సచివాలయాల వద్ద పేదలు వ్యక్తిగత అర్జీలు ఇవ్వాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు కొండంగి లింగరాజు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ప్రసాదు, మోహన్ రావు, సింగన్న, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అత్యున్నత స్థానానికి చేరుకోగలం

ఆజాద్ జయంతి వేడుకల్లో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం : చదువుతోనే అత్యున్నత స్థానానికి చేరుకోగలమని గుర్తించిన మహోన్నత వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆజాద్ చిత్ర పటానికి పూల దండను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో చదువు మనిషికి గుర్తింపునిస్తుందని, విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకోగలమని నమ్మిన వ్యక్తి అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. అందుకే విద్యకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని, భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖ మంత్రిగా పనిచేశారని తెలిపారు. ఆయన జీవితంలో విద్య కోసం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, దేశంలోనే అత్యున్నత ఇనిస్టిట్యూట్ ఖరగ్పూర్ ఐఐటి అని, దానికి శంకుస్థాపన చేసేంది ఆజాద్ అని గుర్తుచేశారు. విశ్వవిద్యాలయ విద్యలో బోధన, పరీక్ష, పరిశోధన ప్రమాణాలను నిర్వహించడానికి, నిర్ణయించడానికి, సమన్వయం చేయడానికి ఏర్పాటైన యూజీసీ ఆయన కృషి ఫలితమేనని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సాహిత్య అకాడమీలకు బీజం వేసింది ఆజాదేనని స్పష్టం చేశారు. ఆయన స్ఫూర్తితో జిల్లాలో 95శాతం మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారని కలెక్టర్ చెప్పారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే బడి బయట పిల్లలు లేకుండా, అటువంటి వారిని పాఠశాలల్లో చేర్పించి విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ఆజాద్ చేసిన సేవలకు భారతరత్న బిరుదును పొందారని, ఆయన భావాలకు తగిన విదంగా అందరూ నడుచుకోవాలని కలెక్టర్ వివరించారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుపతినాయుడు, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ సంఘాల పెద్దలు తదితరులు హాజరై ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర - పాలకొండ : ప్రభుత్వం తక్షణమే సాగు సాయం 20 వేల రూపాయలు రైతులకు విడుదల చేయాలి. తోటపల్లి కాలువల ఆధునీకరణ పనులు పున: ప్రారంభించి బడ్జెట్లో నిధులు కేటాయించాలి. జంపర్ కోట రిజర్వాయర్ పెండింగ్ ప్రాజెక్టుకు కావలసిన నిధులు ఇచ్చి పూర్తి చేయాలి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ సోమ వారం ఏపీ రైతు సంఘం నాయకులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాసిల్దార్ కు రైతు సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుకు 20వేల రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారు.గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం పై సుమారు రెండు లక్షల45 వేల రూపాయల రుణం ఉంది.ఖరీఫ్ సీజన్ లో వర్షాలు లేక రాయలసీమ ప్రాంతం కరువుకు గురువుగా కృష్ణ గోదావరి డెల్టా ప్రాంతం తుఫానుతో చేలు ముంపు గురై రైతులు పంటలను నష్టపోయారు. ఈ తరుణంలో రబి సీజన్ ప్రారంభమై రైతుల పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు 20 వేల రూపాయల పెట్టుబడి సాయం ఇచ్చి ఆదుకోగలరు. రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం గత ఐదు సంవత్సరాలుగా అటకెక్కింది. ఈ దశలో పోరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరుకు మీరు చేస్తున్న కృషి అభినందనయం. అలాగే వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమల జిల్లాలతో పాటు రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటి రంగానికి అభివృద్ధి తోటవగలరు. బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి కావలసిన నిధులు విడుదల చేయాలనీ తోటపల్లి ఎడమ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులు పునరుద్ధరించి కావలసిన నిధులను రానున్న బడ్జెట్లో కేటాయించి ప్రారంభించాలని మరియు జంపర్ కోట రిజర్వాయర్ పెండింగ్ ప్రాజెక్టు కావలసిన నిధులను మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు స్థానిక పాలకొండ తాసిల్దార్ వారికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. తహసిల్దార్ వారికి విజ్ఞాపన పత్రం అందించిన అందించిన వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి నాయుడు తదితరులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జేడీ నిర్మల గ్లోరీ



విశాలాంధ్ర - పాచిపెంట : మండల కేంద్రమైన పాచి పెంట ఆరోగ్య కేంద్రంతో పాటు గురువు నాయుడుపేట ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర హెల్త్ కమిషనర్ ఆదేశాల మేరకు జాయింట్ డైరెక్టర్ నిర్మల గ్లోరీ స్టేట్ కన్సల్టెంట్ కిరణ్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో జాయింట్ డైరెక్టర్ నిర్మల గ్లోరీ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జాయింట్ డైరెక్టర్లు సందర్శించడం జరుగుతుందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండే రికార్డులను తనిఖీ చేసి ఓపి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 14న చిల్డ్రన్ డే సందర్భంగా చిన్న పిల్లల్లో ఉండే వ్యాధి లక్షణాలను గుర్తించి పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లల్లో ఉండే గుండె జబ్బులు గ్రహణమురి కంటి సమస్యలు తదితరు వ్యాధులపై సమగ్ర తనిఖీలు నిర్వహించే వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వైద్యం అందించేందుకు రూపకల్పన చేశామని అన్నారు. అంగన్వాడి ఆశ ఏఎన్ఎం వర్కర్లతో ఇంటింటి సర్వే నిర్వహించే వ్యాధిగ్రస్తులను గుర్తించి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సమస్యలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక వైద్యాధికారి జి.వెంకటరమణతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని చిన మేరంగి సామాజిక ఆరోగ్యకేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (రావాడ రామభద్రపురం, జియ్యమ్మవలస) సోమ వారం నాడు వైద్యబృందం ఆకస్మిక తనిఖీ చేసింది. కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ విక్రమ్ రెడ్డి మన్యం జిల్లా మెడికల్ సూపర్వైజర్ జయగౌడ్లు ఆస్పత్రిని క్షుణ్ణంగా పరిశీ లించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలను, ఇబ్బందులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టికే సునీల్ కుమార్ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో ఉన్న వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రావాడ ˇరామ భద్రపురం జియ్యమ్మ వలసలలో పిహెచ్సిలను వైద్య బృందం పరిశీలించింది. స్టేట్ ఎన్సిడి జాయింట్ డైరెక్టర్ డా.నరసింగరావు స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్ సౌజన్యలు సందర్శించారు. పీహెచ్సిలలో ఫార్మసీ లేబర్ రూమ్ వార్డ్ రూమ్లను, రికార్డులను పరిశీలిస్తూ అక్కడ అందుతున్న వైద్య సేవలను డాక్టర్ ఎం.శృతిని జియ్యమ్మ వలస పిహెచ్సిలో డాక్టర్ సాయి ప్రసన్న, డాక్టర్ జగదీష్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బిఎస్కే జిల్లా అధికారి డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోసిన వరిచేలను కుప్పలుగా వేయండి

విశాలాంధ్ర - సీతానగరం : అల్ప పీడన ద్రోణి ప్రభావం వలన రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని కోసిన వరిపనలను కుప్పలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ సూచించారు. సోమవారం వాతావరణంలో ఏర్పడిన మార్పులను గమనించి ఆయన నేరుగా పంట పొలాలను సందర్శించే రైతులతో మాట్లాడి పొలాల్లో వరికుప్పలను వేసుకోవాలన్నారు. ఆయనతోపాటు మండల వ్యవసాయ అధికారి అవినాశ్, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఈఏడాది వరిపంట బాగా పండి మంచి దిగుబడి వస్తుందన్న రైతులు సోమవారం ఒక్కసారిగా వాతావరణంలో మబ్బులు ఏర్పడడంతో వారు ఆందోళన చెందారు. రైతు సేవా కేంద్రాలు ప్రారంభిస్తే ధాన్యాన్ని కోసి అందజేయడం జరుగుతుందని గత 15 రోజులుగా వారు కోరుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారని తెలిసింది. దళారుల వైపు రైతులు వచ్చిధాన్యం ఎంతో నష్టానికి అమ్మే విధానానికి కూడా దీని ద్వారా చెక్ పెట్టే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. రైతు సేవాకేంద్రాలు ప్రారంభిస్తే ధాన్యాన్ని దళారులకు అమ్మే విధానానికి స్వస్తి పలుకుతామని పలువురు రైతులు తెలిపారు.

గిరిజన సాగు భూములకు డీ పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - పాచిపెంట : కొటికి పంట పంచాయతీ పరిధిలో గల వలసిన మాట గిరిజన గ్రామంలో తరతరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు డి పట్టాలు మంజూరు చేయాలని కోటికపంట సర్పంచ్ ఎజ్జాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ డి రవికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా గిరిజనులతో పాటు సర్పంచ్ అప్పలనాయుడు మాట్లాడుతూ సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేద గిరిజనులకు డిపట్టాల మంజూరు చేసి ప్రభుత్వము నుండి వస్తున్న రాయితీలను అందే విధంగా చేయాలని తాసిల్దారు డి రవిని కోరారు . వలుసుల మద గిరిజనులకు సాగు భూములు తప్పిస్తే ఏ ఆధారం లేదని గతంలో ఎన్నోసార్లు సాగు భూములకు డి పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందజేసిన ఇంతవరకు మంజూరు కాలేదని అన్నారు. ఎప్పటికైనా అధికారులు స్పందించి సాగు చేస్తున్న నిరుపేద గిరిజనులకు ఢీ పట్టాల అందజేసి ఆదుకోవాలని కోరారు.

జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును పరిశీలించిన వైద్యబృందం

విశాలాంధ్ర - పార్వతీపురం/సీతానగరం/ బలిజిపేట : పార్వతీపురం మన్యం జిల్లాలోని 15 మండలాల్లో ఉండే సి. హెచ్. సిలను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును పరిశీలనకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కమిషనర్, రాష్ట్ర అదనపు సంచాలకులు పలువురు విచ్చేసి టీములవారీగా సోమవారం పర్యటించారు. ఈఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి వైద్య సేవలు,ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరుపై ఆరాతీసి రికార్డులను పరిశీలించారు. పీహెచ్సిలో మౌలిక సదుపాయాలు, ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రత తీరు, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ పరిశీలించారు. పిహెచ్సిలో ల్యాబ్,ప్రసవాల గది, వార్డు,ఫార్మసీ ప్రతీ విభాగాన్ని నిశితంగా పరిశీలించారు. పార్చురిషన్ రిజిస్టర్ పరిశీలించి పిహెచ్సిల్లో సాధారణ ప్రసవాల సంఖ్య మెరుగు పడాలని, ఆరోగ్య కేంద్రాల్లో కాన్పులు జరిగిన తర్వాత జనన ధ్రువీకరణ పత్రాలను త్వరగా అందజేయాలన్నారు. మాతా,శిశు ఆరోగ్య కార్యక్రమాల వివరాలు, నివేదికలు హెచ్ఐఎంఎస్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రసవం పూర్తైన గర్భిణీ ఖాతాలో జెఎస్ వై త్వరగా జమ అయ్యేందుకు అవసరమైన కార్యాచరణ త్వరితగతిన చేపట్టాలన్నారు. ల్యాబ్ నిర్వహణ తనిఖీ చేసి,పరికరాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. మందులు,వ్యాక్సిన్ కాల పరిమితిని గమనించారు. టీకా వయల్స్ పై ఉపయోగించన తేదీని వేయాలన్నారు.ఐఎల్ఆర్ నిర్వహణ ఇంకా మెరుగ్గా ఉండాలన్నారు. కుక్కకాటు, పాముకాటు మందుల లభ్యతను పరిశీలించారు. ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రగతి నివేదికలు మెరుగునకు కృషి చేయాలన్నారు.పిహెచ్సి ల్లో అన్ని వేళలా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు మరింతగా బలోపేతం చేసే దిశగా వైద్యారోగ్యశాఖ ముందడుగు వేస్తున్నదనీ వారు తెలిపారు.సీతానగరం మండలంలోని సీతానగరం,పెదంకలాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని అన్నివిభాగాల అధికారులు ఆయా మండలవైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. మంగళవారంనాడు కూడా జిల్లాలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయనున్నారని తెలిపారు.

రిసార్ట్‌లలో పర్యాటకులకు సౌకర్యాలు కల్పించండి

విశాలాంధ్ర - చింతపల్లి : ఆంధ్ర కశ్మీర్ గా పేరొందిన లంబసింగి, తాజంగి, పెదబరడ పంచాయతీలలోని పర్యాటక ప్రాంతాల్లో నెలకొల్పిన రిసార్ట్స్ లో పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలని, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అదే క్రమంలో రిసార్ట్స్ వద్ద అసాంఘీక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి డీఎస్పీ షహబాజ్ అహమ్మద్, తహసిల్దార్ రవికుమార్, ఈవోపీఆర్డి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ వినోద్ బాబుతో కలసి డి.ఎస్.పి రిసార్ట్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. అదే క్రమంలో మండల పరిషత్ సమావేశం మందిరంలో ఈఓపిఆర్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన మరో సమావేశంలో తహసిల్దార్ రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రిసార్ట్స్ యజమానులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రిసార్ట్ లలో ముఖ్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పక్కాగా రికార్డులు ఉండాలని, విధిగా పర్యాటకుల ఆధార్ నెంబరు నమోదు చేయాలన్నారు. సందర్శనకు వచ్చిన పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, రిసార్ట్స్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.అదే కార్యక్రమంలో అసాంఘీక

కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని డిఎస్పి తెలిపారు. విద్యుత్తు అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ రిసార్టుల్లో విద్యుత్తు అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మించవద్దని, అనధికారికంగా విద్యుత్తును ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూముల్లో రిసార్ట్స్ నిర్మాణాలు చేయవద్దని తహసీల్దారు రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, పోలీసులు, అధిక సంఖ్యలో రిసార్ట్స్ యజమానులు హాజరయ్యారు.

నవంబర్ 15న జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమం

విశాలాంధ్ర - సీతంపేట : రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు నవంబర్ 15వ తేదీన బిర్సా ముండా జయంతి సందర్భంగా జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లాలోని మెలియాపుట్టి మండలంలో నూతనంగా నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు సీతంపేట, ఐటిడిఏ పివో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారులతో ఐటిడిఏ పివో సమావేశం నుర్వహించారు. ఈ సందర్భంగా పివో మాట్లాడుతూ జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ హాజరయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజనులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా అటవీశాఖ పట్టాలు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జన జాతీయ గౌరవ దివస్ సందర్భంగా ఐటీడీఏ పరిధిలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన, వ్యక్తత్వ పోటీలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు.విద్యార్థుల చేత గిరిజన సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.కార్యక్రమం రోజు భారతదేశ ప్రధానమంత్రి వర్చువల్ గా మాట్లాడే అవకాశం ఉన్నందున అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.అదే రోజు సీతంపేట ఐటిడిఏ మీటింగ్ హాల్లో కూడా జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో తెలిపారు.ఈ కార్యక్రమం నవంబర్ 15 నుంచి 26వ తేదీ వరకు వివిధ దశల్లో వివిధ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో చిన్నబాబు, డిఈ సింహాచలం, పిహెచ్ ఓ గణేష్ బాబు, వెలుగు ఏపీడి సన్యాసిరావు, డిడి అన్నదొర తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదులో అంటిపేట ముందంజ

విశాలాంధ్ర - సీతానగరం : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును అంటిపేట గ్రామ పంచాయ తీలో చురు కుగా చేయ డంతో సోమవారం ఉదయం నాటికి మండలం లో ముందంజలో ఉన్నట్లు టిడిపి నేత ఏగిరెడ్డి భాస్కరరావు తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశాల మేరకు చురుకుగా సభ్యత్వ నమోదును పంచాయతీలో గల నాయకులందరం కలిసి చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా అన్ని గ్రామాల్లో సభ్యత్వ నమోదును చురుగ్గా చేపట్టి నియోజకవర్గంలో ముందంజలో ఉండాలని మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల్ నాయుడు తెలిపారు. దీనిపై నాయకులంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇదిలా ఉండగా జోగంపేట గ్రామంలో క్లస్టర్ ఇంచార్జి అయిన బొమ్మినేని. లక్ష్మణరావు ఆధ్వర్యంలో బూత్ ఇంచార్జి బొమ్మి నేని.శ్రీనివాసరావు, పోల. వెంకట నాయుడు, మర్రాపు. రామకృష్ణ, దొడ్డి సత్యనారాయణలు దగ్గరుండి సభ్యత నమోదు చేస్తున్నామని తెలిపారు.

కానరాని కాజ్ వే పనులు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం నెల్లిమెట్ల కొలని,లాగరాయి గ్రామాల మధ్య నున్న కాజ్ వే ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది, ఈ కాజ్ వే కొట్టుకు పోవడం వలన మండలంలో సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి, జాతీయ రహదారి 516 నిర్మాణానికి ఈ రహదారి గుండా మట్టి తొలడంతో కాజ్ వే ఛిద్రమైంది, అనంతరం హైవే అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకొన్నారు, పనులలో నాణ్యత లేకపోవడం వలన తరువాత కురిసిన వర్షాలకు కాజ్ వే కొట్టుకు పోయి ఈ రోడ్డు పై ప్రయాణం ప్రమాద భరితంగా మారింది,దీంతో ఆ మార్గంలో తిరిగే ఆర్టీసీ బస్సు రాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు పలు ఇబ్బందుతూ పడుతున్నారు, అలాగే ఇంటి నిర్మాణినికి అవసరమయ్యా సామాగ్రి తెచ్చే పెద్ద వాహనాలు రాక చిన్న వాహలతో పలు ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు,వరదల అనంతరం కొట్టుకు పోయిన ఈ కాజ్ వే గురించి అధికారులకు పట్టదా అని ఆదివాసి జేఏసీ చైర్మన్ వంతు బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు,వెంటనే అధికారులు స్పందించి కాజ్ వే నిర్మాణ చేపట్టాలని కోరారు.

సీతానగరం, పెదంకలం ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర వైద్య బృందం



విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని రాష్ట్ర వైద్యారాగ్య టీం బృందం సోమవారం సందర్శించి రికార్డులను వైద్య సేవలను పరిశీలించింది. పీహెచ్సీలో అన్ని అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారులతో పాటు వైద్యులు ఉషారాణి పావని సిహెచ్ఓ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - పాచిపెంట : కార్తీక మస రెండవ సోమవారం కావడంతో మండలంలో గల శివాలయంలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుండే శివాలయాలు వద్ద భక్తులు అధిక సంఖ్యలో లో లైన్లో నిలబడి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన పాచి పెంట భ్రమరాంబిక మల్లి కార్జున ఆలయంతో పాటు మంచాడవలస వద్ద వెలసియున్న నందీశ్వ రాలయంకు అలాగే పెద్దవలసలో ఉన్న శివాలయంనకు తాడూరులో వెలసిన శివాలయమునకు గురువు నాయుడుపేట సమీపములో గల కొండపై వెలసిన నందీశ్వరాల యమునకు భక్తులు అధిక సంఖ్యలో వెళ్లి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. అతి భారీ అన్న సమారాధన కార్యక్రమం మండల కేంద్రమైన బాధ్యత శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వద్ద సోమవారం అతి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం నుండే కాక ఇతర మండలాల నుండి భక్తుల హాజరై స్వామి వారి అన్న ప్రసాదాలను భక్తిశ్రద్దలతో స్వీకరించారు. ఆలయ కమిటీ అన్న సమారాధన కార్యక్రమం నకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లపై పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి శివ భక్తులు అయ్యప్ప స్వామి భక్తులు హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.

గుంప సోమేశ్వరావు శివలింగాన్ని దర్శించుకున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర - కొమరాడ : గుంప సోమేశ్వరావు శివలింగాన్ని దర్శించుకున్న కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా గుంప సోమేశ్వరం ఆలయాన్ని పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు ముందుగా కోటిపాము సర్పంచ్ సుంకర సుగుణ ఆలయ అర్చకులు మర్యాదపూర్వక కలెక్టర్ కండువా ఏసీ ఆహ్వానించారు అనంతరం కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ గుంప సోమేశ్వరం ఆలయాన్ని చుట్టుపక్కల పరిశీలించారు ఆంధ్ర ఒరిస్సా నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుంటా చూడాలంటూ దేవస్థానం ఈవో కి ఆదర్శించారు. మంచినీరు సౌకర్యాలు వాహనాలు రాకపోకలు కోసం గురించి అడిగి తెలుసుకున్నారు అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ గుంప సోమేశ్వర ఆలయం జింజయావతి నాగావళి రెండు నదులు మధ్యలో ఉండడం చుట్టుపక్క ప్రాంతాలు ప్రజలు చేసుకున్న అదృష్టమని పూర్వం నుండి ఎంతో ప్రతిష్టాత్మంగా ఉన్న ఆలయానికి రోడ్డు మౌనిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పూజారులు చదువుల దేవ్ బాబు సోమేశ్వరరావు వాము చిట్టిబాబు ఎస్సై కే నీలకంఠం సుంకరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరందుకున్న బెల్ట్ షాపులు

విశాలాంధ్ర - బలిజిపేట : మండలంలోని అన్ని గ్రామాల్లోనూ హోరాహోరీగా బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. సామాన్యులైన మందుబాబులు పనులకు వెళ్లకుండా బెల్ట్ షాపుల వద్ద చిందులు తొక్కుతున్నారు. ఇటీవల లాటరీలో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు నేరుగా దగ్గరుండి బెల్ట్ షాపులకు మద్యమును సరఫరా చేయడంతో బెల్ట్ షాపుల దందా ఆరుకాసులుగా తయారయింది. ఈదందా దర్జాగాకొనసాగుతుంది. పాత సినిమా హాలునుండి నారాయణపురం జంక్షన్ వరకు హోరాహోరీగా ఈబెల్టు షాపులద్వారా రోడ్డుపై అమ్మడం సర్వత్ర కనిపిస్తుంది. వైన్ షాప్ యజమానులే వారిసిబ్బంది ద్వారా బెల్ట్ షాపులకు మద్యంను సరాఫర్ చేయడంతో బెంగా బెదురు లేకుండా అమ్మకాలు చేస్తున్నారు. అధికారులు పెద్దగా పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గతంలో రహస్యంగా బెల్ట్ షాపులు అమ్మకాలు జరిగితే నేడు ఓపెన్ గా అమ్మకాలు చేయడం గమనార్హం. మంచి పనుల సమయంలో కూడా గ్రామీణ ప్రాంతానికి చెందిన మందుబాబులు పనులకు వెళ్లకుండా మద్యం షాపులు చుట్టు చిందులు వేయడం ఎక్కువగా కనిపిస్తుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ అండ్ ప్రొహిషన్, పోలీస్ యంత్రాంగం బెల్ట్ షాపులపై దృష్టి సారించి నివారించే మార్గాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సీతానగరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పార్వతీపురం ఏఎస్పీ

విశాలాంధ్ర - సీతానగరం : పార్వతీపురం సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉన్నాయని, రోడ్డు ప్రమాదాలు నివారణకు కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత్ సురాన తెలిపారు. సోమవారంనాడు స్థానిక పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిమిత్తం ఆమెవిచ్చేశారు. ఆమెకు పుష్పగుచ్చెం ఇచ్చి సిఐ గోవిందరావు, ఎస్సై రాజేష్‌లు స్వాగతం పలికారు పోలీస్ స్టేషన్లో రికార్డులు అన్నిటిని పరిశీలించారు. కేసులపై ఆరాతీస్తూ, క్రైమ్ తదితర అంశాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో రాష్ట్రీయ రహదారి ఎక్కువగా ఉండడంతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గ్రామాల్లో జరుగుతున్న సంఘటనల పైన సచివాలయ మహిళా పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు మహిళా పోలీసులు కూడా కృషి చేయాలన్నారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానస్పదంగా సంచరిస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందజేయాలన్నారు. మహిళా చట్టాలపై గ్రామస్తులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి అన్నారు. ఇటీవల కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండే ప్రజలను అవగాహన పరచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు వాహనదారులకు కూడా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచాలన్నారు. పోలీస్ స్టేషన్లో అన్ని అంశాలను, స్టేషన్ పరిసరాలను, అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. నేరం జరిగేటప్పుడు, ప్రమాదాలు జరిగేటప్పుడు వెంటనే సంఘటనస్థలానికి పోలీస్ సిబ్బంది చేరుకొని కేసులు నమోదుచేసి అన్నికోణాల్లోదర్యాప్తు చేయాలన్నారు. ఆస్తులు దొంగతనం జరిగేటప్పుడు కూడా సిబ్బంది వెంటనే అప్రమత్తమవ్వాలని తెలిపారు. ఉన్నతాదిధికారులు తెలియజేసే ఆదేశాలు, సూచనలు పాటిస్తూ శాంతిభద్రతల కాపాడ దానికి ఎల్లప్పుడూ కృషి చేయాలన్నారు.పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందితో కూడా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం గ్రామీణ సిఐ గోవిందరావు ఎస్సై రాజేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌కు వినతులు వెల్లువ

విశాలాంధ్ర - సీతంపేట : ఐటీడీఏ సీతంపేట ప్రాజెక్టు ఆఫీసర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సీతంపేట ఐటిడిఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిధిలోని గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు.సీతంపేట మండలం ఇప్పమానుగూడ గ్రామానికి చెందిన సవర రమేష్ మేకల లోన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.వీరఘట్టం గ్రామానికి చెందిన మరడాన శాంతి కుమారి భాషా వాలంటీర్ ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.కొత్తూరు మండలం ఇరపాడు గ్రామానికి చెందిన పైడి మోహన్ రావు పవర్ టిల్లర్ కావాలని దరఖాస్తు చేశారు.సీతంపేట మండలం పుబ్బాడ గ్రామానికి చెందిన కూరంగి కొరయ్య తమ గ్రామానికి కరెంటు స్తంభాలు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు,పాలకొండకు చెందిన దావాల రమణారావు నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకున్నారు.అక్కన్నగూడ గ్రామానికి చెందిన సవర చిరంజీవి జీవో నెంబర్ 3 కి బదులుగా కొత్తగా 5 షెడ్యూల్లో గల ఆదివాసులకు ఉద్యోగము, రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. కొత్తూరు మండలం అబలాసింగి గ్రామానికి చెందిన ఎం.దుర్గారావు తమ గ్రామానికి పాఠశాల భవనం మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. పెద్దూరు గ్రామానికి చెందిన గేదెల గిరిబాబు 2019 నుండి 2022 వరకు సీతంపేట వైసీసీలో నిర్వహించిన క్యాంటీన్ యొక్క ఫుడ్ బిల్లులు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో చిన్నబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ రమాదేవి, పీహెచ్ఓ గణేష్ బాబు, ఉపాధి హామీ ఏపీడి శ్రీహరిరావు, వెలుగు ఏపీడి సన్యాసిరావు, డిఇ సింహాచలం, డిడి అన్నదొర, డిప్యూటీ డిఇఓ నారాయుడు, ఏఎంఓ కోటిబాబు, జిసిడిఓ రాములమ్మ, సీఎంఓ చిరంజీవులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

విశాలాంధ్ర - చింతూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం తెలియజేశారు. తొలుత కళాశాలలో మౌలానా ఆజాద్ చిత్ర పటానికి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లిశేఖర్ మాట్లాడుతూ విద్య మనిషి యొక్క అభ్యున్నతికి పాటుపడుతుందని, చదువుకుంటే సమాజంలో గొప్ప గుర్తింపు వస్తుందని, గౌరవం పెరుగుతుందని, ముఖ్యంగా ఏజెన్సీ ఏరియాలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు పట్టణంలో చదువుకునే విద్యార్థులతో పోటీపడాలన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ విద్య విధానంలో భాగంగా ఐఐటి, ఏఐసిటిఇ, యుజిసి, బాల బాలికల విద్యా హక్కు చట్టం, భారత రాజ్యాంగ రచనలో మైనారిటీల హక్కులను పొందుపరచడానికి సహకారం అందించారన్నారు. ఆంగ్ల అధ్యాపకులు ఆర్.సిహెచ్. నాగేశ్వరరావు మాట్లాడుతూ మౌలానా ఆజాద్ జీవిత చరిత్రను క్లుప్తంగా వివరించి, చదువు అనేది జీవితంలో ఏదో విధంగా ఉపయోగపడుతుందని, విద్యార్థినీ విద్యార్థులు చదువుకునే సమయంలో వేరే వాటి మీదకి దృష్టిని మళ్ళించకుండా ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత విద్య కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. హిందీ విభాగాధిపతి కె.శైలజ మాట్లాడుతూ కుటుంబంలో చదువుకుంటే గౌరవ ప్రదమైన ప్రభుత్వ ఉద్యోగాలు చేయవచ్చునని, క్రమశిక్షణ అలవాటు చేసుకుంటే మానవ జీవితాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డా.వై.పద్మ, కె.శకుంతల, ఎస్.అప్పనమ్మ, కె.శ్రీలక్ష్మి, ఆర్.మౌనిక, జి.సాయికుమార్, పి.అలివేలు, ఎన్.రమేష్, బి.శ్రీనివాస రావు, సుభద్ర తదితర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

14న జరగనున్న వాలంటరీ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చింతూరు : వాలంటరీ వ్యవస్థని గత ప్రభుత్వం తీసుకు వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తున్న చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పుడేమో వాలంటరీ వ్యవస్థనే లేదని వాలంటరీ వాళ్ళను అయోమయంలో పడేసిన కూటమి ప్రభుత్వం చింతూరు మండల గ్రామ వార్డ్ వాలంటరీ యూనియన్ మండల కమిటీ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పోడియం జానీ. సీఐటీయూ మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి వాలంటరీ వ్యవస్థని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం రాగానే వాలంటరీ వ్యవస్థని కొనసాగించి వారికి గౌరవేతన 10,000 పెంచుతానని చెప్పిన మాటలు నిజమా అబద్దమా అని తెలియని అయోమయంలో ఉన్న వాలంటీర్లు. ఈ కూటమి ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థను కేవలం రాజకీయంగా చూస్తున్నారు తప్ప వాలంటరీ వ్యవస్థని కొనసాగించి. వాలంటరీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి గౌరవ వేతనం పెంచాలి అనే ఆలోచనలో ప్రభుత్వం లేదు. గతంలో ముంపు మండలాల్లో పర్యటన వచ్చిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కి కూడా వాలంటరీ తరఫున వినతి ప్రతం ఇవ్వడం జరిగింది వారు కూడా అప్పుడు ప్రభుత్వం తో చర్చించిన తర్వాత వాలంటరీ వ్యవస్థని కొనసాగిస్తానని కూడా అన్నారు అది మాటలుకె పరిమితమైపోయారు. ఈ రోజు నుండి అసెంబ్లీ సమావేశంలో కనీసం వాలంటరీ వ్యవస్థ మీద మాట్లాడాలని కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు లక్షల అరవై వేల మంది వాలంటీర్లతో అసెంబ్లీ ముట్టడిస్తామని కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈనెల 14న జరుగుతున్న రంపచోడవరం జిల్లా వాలంటరీ సదస్సుకి ముఖ్య అతిథులుగా ఏపి గ్రామ వార్డ్ వాలంటీర్ల యూనియన్ (సీఐటీయూ)అనుబంధం సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కె.ధనలక్ష్మి రంపచోడవరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లవు వెంకట్ అధ్యక్షులు మట్ల వాణిశ్రీ హాజరవుతారు. రంపచోడవరం నియోజకవర్గంలో ఉన్న 11 మండలాల్లో ఉన్న వాలంటీర్లు అందరు కూడా 14న ఉదయం 9.00 కల్లా యూటీఎఫ్ భవనంలో హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో వాలంటరీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి కలుమూల మహేష్. సోడి దుర్గారావు. జి.వనరాజు. కట్టాం రాజు పాల్గొన్నారు.

కురుపాంకు గిరిజన ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలని తరలించండి

విశాలాంధ్ర - కురుపాం : ప్రస్తుతం (కురుపాం) పార్వతీపురం కేంద్రం బెలగాం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాల భవనంలో నడుస్తున్న గిరిజన ఏకలవ్య పాఠశాల కురుపాం మండల కేంద్రం శివ్వన్నపేట ఏకలవ్య భవనం నిర్మాణం జరుగుతుంది పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టి పార్వతీపురం వసతి గృహంలో ఉన్న విద్యార్థులను తరలించాలి. గత ఏళ్ల నుండి నిర్మాణం చేపడుతున్నారు ఇంతవరకు విద్యార్థులను పంపించడం లేదు దీనిపై ఎన్నో సార్లు అధికారులకు సంఘాల నాయకులు విన్నపం చేశాం అయినా ఇప్పటికీ విద్యార్థులకు పంపించడం లేదని ఆ పాఠశాల భవనంలో ఉండడం వలన విద్యార్థులకు చాలి చాలక రూములు సరైన మౌళిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు అని విద్యార్థి విద్యార్థులకు చదువుకోవడానికి అనేక సమస్యలతో ఉంటుందని కనుక కురుపాం కు ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు తరలించాలని అధికారులకు కోరుతున్నాము.గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు వల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, ఊలక భూషణ్ కోరుతున్నారు.

పులిగొంది విద్యార్థులకు పాఠశాల భవనం కరువు

పాడేరు ఐటీడీఏ పిఓ కు ఫిర్యాదు చేసినా భవనం మంజూరు కాలేదు

సర్పంచ్ రమణమ్మ ఎంపీటీసీ పద్మ

విశాలాంధ్ర - చింతపల్లి : పులిగొంది విద్యార్థులకు పాఠశాల భవనం కరువైందని కిటుముల సర్పంచ్ గెమ్మేల రమణమ్మ అన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ అయిన కిటుముల పంచాయతీ పరిధిలోని పులిగొంది గ్రామంలో పాఠశాల భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు చదువుకుంటున్న 53 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరు విద్యనభ్యసించేందుకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పాఠశాల భవనం లేదన్నారు. ఈ విషయమై గతంలో పలు మార్లు పాడేరు ఐటీడీఏ ప్రోజెక్ట్ అధికారికి, గత ప్రభుత్వంలో పాడేరు శాశన సభ్యురాలిగా ఉన్న కొట్టగుళ్లి భాగ్యలక్ష్మికి లిఖితపూర్వకంగా పిర్యాదు చేయడం జరిగిందన్నారు. నాడు ఎమ్మెల్యే తో కలిసి ప్రోజెక్ట్ అధికారి స్వయంగా గ్రామాన్ని సందర్శించి పాఠశాల పరిస్థితిని పరిశీలించి నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ నేటి వరకు పాఠశాల భవనానికి సంబంధించి ఎటువంటి నిర్మాణ పనులు చేపట్ట లేదన్నారు. నాడు నేడు లో పాఠశాల భవనం మంజూరైనప్పటికి అసంపూర్తిగా ఉండిపోయిందన్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాకపోవడంతో గ్రామస్తులు సర్పంచ్ రమణమ్మ, ఎంపీటీసీ పద్మ ల దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా సర్పంచ్, ఎంపిటిసిలు చొరవ తీసుకుని గ్రామస్తులతో కలిసి తమకు తోచిన సహాయం చేయవలసిందిగా మాట్లాడి రేకులు సమకూర్చి తాత్కాలిక భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఈ పాఠశాల భవన సమస్యపై పత్రికలలో కథనాలు ప్రచురితం అయినప్పటికీ నేటి వరకు ఎటువంటి భవన నిర్మాణ పనులు జరగక పోవడం శోచనీయం అన్నారు. తామంతా పివిటిజీలుగా పుట్టడమే మా నేరమా అని తన వద్ద మొర పెట్టుకోవడంతో భవన నిర్మాణానికి గ్రామస్తుల సహకారంతో రేకులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పాడేరు ఐటీడీఏ పీవో సహా సంబంధిత విద్యాశాఖ ఉన్నత అధికారులు స్పందించి పులిగొంది గ్రామానికి పాఠశాల భవన నిర్మాణానికి కృషి చేయాలని ఆమె కోరారు.

మా గ్రామానికి రోడ్డు కావాలి

విశాలాంధ్ర - బెలగాం : మా గ్రామానికి రోడ్డు కావాలని సాలూరు మండలం, కొడమ పంచాయతీ, సిరివర గ్రామ గిరిజనులు కోరారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ తో కలసి ఐటిడిఎ పిఓ అసుతోష్ శ్రీ వాస్తవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు లేకపోవడం వలన మౌలిక సదుపాయాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. విద్య, వైద్యం అందని ద్రాక్షలా తయారయ్యిందని అన్నారు. పిఓ మాట్లాడుతూ రోడ్డు వేయటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రానో, గ్రామస్తులు కృష్ణ, సోన్న, బత్రే, దుంబ్రి, సీతయ్య, కళ్యాణ్, రాము, బిందో, లోబో తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం

విశాలాంధ్ర - అనంతగిరి : మండలం, నడిమివలస, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌లి జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లిశ్రీ నరాజి మల్లేశ్వరరావు, సహోపాధ్యాయులు శ్రీమతి కోసూరి. హైమావతిలి గార్ల ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కాలం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరాజి మల్లేశ్వరరావువిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశపు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మరియు రాజకీయ నాయకులు. ఆయనను మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌అ ని పిలుస్తారు. ఈయన 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారు. భారతదేశంలో ముస్లిం సమాజానికి, విద్యా, మౌలిక హక్కులు, దేశ ఐక్యతకు కృషి చేశారు. అబ్దుల్ కలాం ఆజాద్ 1947 స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశంలో తొలి శిక్షణ మంత్రి మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గా పని చేశారు. ఆయన విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. స్వాతంత్ర ఉద్యమంలో అబ్దుల్ కలామ్ ఆజాద్ భారతదేశ స్వాతంత్ర కోసం జరిగిన పోరాటంలో ముఖ్య వ్యక్తిగా నిలిచారు. ఆయన భారతదేశం యొక్క ప్రజాస్వామిక విధానాలను, గాంధీజీ ఆశలను అభివృద్ధి చేశారు. భారతదేశం స్వాతంత్రం పొందాక మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యావ్యవస్థలో సమతోని సాధించడంలో కీలక పాత్ర పోషించారు. భారతదేశం యొక్క మౌలిక హక్కులను ఐక్యతను సమానత్వన్ని కాపాడే మార్గదర్శకులలో ఒకరై నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా విశాఖపట్నంలో రిబోర్న్ ఫీషియో వెల్ఫేర్ అసోసియేషన్

విశాలాంధ్ర - బెలగాం : విశాఖపట్నంలో లో మాన్యువల్ థెరఫీ వర్కుపాపును రీబోర్న్ ఫిజియో వెల్ఫేర్ అసోషియేషన్ మరియు రిమోవెల్ రిహబ్ సెంటర్ వారు ఘనంగా సంయుక్తంగా నిర్వహించారు. ఈ వర్కుషాపులో రాష్ట్రంలో నలుమూలల నుండి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. రిబోర్న్ ఫిజియో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు ఫౌండర్ డా. ఎద్దు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వివిధ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు వివిద ప్రాంతాల నుండి విచ్చేసియున్నారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా డా. దినేష్ బెహర్ మన్సువల్ థెరఫీలో నిష్ణాతులు. వీరు విద్యార్థిని విద్యార్థులకు ప్రతి జాయింట్ ఎలా చేయలో వాటిలో మెలుకువలను నేర్పించారు. అలాగే రియోవెల్ రిహబ్ సెంటర్ హెడ్ డా. అజయ్ కుమార్ మాట్లాడుతూ రిబోర్న్ ఫిజియో వెల్ఫేర్ అసోసియేషన్ తో కలసి ఈ కార్యక్రమం నిర్వహించటం చాలా ఆనందంగా వుందని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి మా యాజమాన్యం సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా చేయటానికి రిబోర్న్ ఫిజియో వెల్ఫేర్ కోఆర్డినేటర్ డాక్టర్ శరత్ చంద్ మరియు జనరల్ సెక్రెటరీ డాక్టర్ నాగరాజు ఎంతగానో కృషి చేశారని డాక్టర్ ఎద్దు లక్ష్మినారాయణ తెలిపారు.

సరికొత్త డిజైర్‌ను ప్రారంభించిన మారుతి సుజుకీ

విశాలాంధ్ర - పాడేరు : సెడాన్ విభాగంలో కొత్త బెంచ్ మార్క్ ని సృష్టిస్తూ, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఐఎల్), పెట్రోల్ వెర్షన్ లో నూతన డిజైర్ ను ఎస్-సీఎన్జీ మోడల్స్ ను ఈ రోజు పరిచయం చేసింది. మారుతి సుజుకీ పోర్ట్ ఫోలియోలో అత్యంత విజయవంతమైన దిగ్గజ బ్రాండ్స్ లో ఒకటిగా డిజైర్ దేశవ్యాప్తంగా 27 లక్షల కస్టమర్ల ను కలిగి ఉందని మారుతి సుజుకి లిమిటెడ్ ప్రతినిధి హిసాషి టకేయుచి చెప్పారు. డిజైన్, విలాసవంతమైన రెండు రంగుల ఇంటీరియర్లు శ్రేణిలో మొదటిసారి అంద చేస్తున్న ఫీచర్లతో ప్రీమియం అనుభవం అంది స్తుం దన్నారు. ఆధునిక జడ్-సీరీస్ ఇంజన్ కేంద్రీయంగా, సరికొత్త మారుతి సుజుకీ డిజైర్ వస్తుందన్నారు.

వాహనాల చోరీ వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - పాలకొండ : వాహనాలు సెల్ ఫోన్లు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు, సోమవారం డిఎస్పి రాంబాబు సిఐ చంద్రమౌళి ఎస్ఐ ప్రయోగ మూర్తి ఆధ్వర్యంలో అరెస్ట్ అయిన వ్యక్తి వివరాలు సోమవారం వెల్లడించారు. ముద్దాయి సీతంపేట మండలం ఈతమానుగూడ గ్రామానికి చెందిన సవర సింహాచలం నుంచి 5 మోటారు ద్విచక్ర వాహనాలు ఒక సెల్ ఫోను స్వాధీనుపరుచుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు వీరితో పాటు పాలకొండ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లాలో మండలంలోమరియు సంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్రస్థాయి వైద్య ఆరోగ్యశాఖ బృందం మంగళవారం నాడు పరిశీలించారు. పిహెచ్సి కొత్త నిర్మాణం భవనాలను పరిశీలించారు మందులను ఏ విధంగా భద్ర పరుస్తున్నారు. గదులు, తనిఖీ చేశారు రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, తో పాటు మంచినీరు పరిశీలచారు, అదేవిధంగా రికార్డులు, ల్యాబ్ రక్త పరీక్ష నమూనాలు డెలివరీ కేసులు ఆపరేషన్ థియేటర్ వివరాలు, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పి హెచ్ సిలను పూర్తి స్థాయిలో అభివృద్ధి కొరకు చేయవలసిన పనులపై సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రాలను తనిఖీ నిర్వహించాక సంతృప్తి వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెచ్ డబ్ల్యు సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై. సుబ్రహ్మణ్యం, డిఐఓ డాక్టర్ నారాయణ, కన్సల్టెంట్ డాక్టర్ కే గంగాధర్, వైద్యాధికారులు హరికృష్ణ, నిఖిల,కిరణ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీవో నెంబర్ 3పై హామిని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర - జీకే వీధి : జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి,చట్టబద్ధత కల్పించి 100 శాతం ఉద్యోగాలు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలకే కల్పించాలని జీకే వీధి మండల ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు నిరసన ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా గాలికొండ ఎంపీటీసీ అపరంగి బుజ్జిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకు బహిరంగ సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించి ఆదివాసీలకు న్యాయం చేస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ఆదివాసి పక్షపాతినని నిరూపించుకోవాలన్నారు. మెగా డీఎస్సీకి ముందే జీవో నెంబర్ 3 పునరుద్ధరించి ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి నిరుద్యోగులకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాలికొండ ఎంపిటిసి బుజ్జి బాబు, ఆదివాసి నిరుద్యోగ యువత, తదితరులు పాల్గొన్నారు.

ఐదు ఎకరాల్లో సాగు చేస్తున్న గంజాయి తోట గుర్తింపు

విశాలాంధ్ర - జిమాడుగుల : మండలంలో గల సొలభం పంచాయతీ దేగలరాయి గ్రామంలో, అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో సోమవారం నాడు 200 ఎకరాలను డ్రోన్ సహాయంతో పరిశీలించగా ఐదు ఎకరాల్లో సాగు చేస్తున్న గంజాయి తోటను గుర్తించినట్లు ఆయన తెలిపారు. అందులోసుమారు 1000 మొక్కలను గుర్తించారు. గంజాయి మొక్కలను ధ్వంసం చేసి పెట్రోలు పోసి నిప్పంటించారు, ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన. మాట్లాడుతూ గంజాయి పండించవద్దని పలుమార్లు హెచ్చరించిన ఇంకా పద్ధతి మార్చుకోలేదని మండిపడ్డారు ఇలా చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని , రైతులకు ప్రత్యామ్నాయ పంటలు చూపించిన మరల గంజాయి సాగు వైపు వెళ్తున్నారని అలా చేస్తే శిక్ష అర్హులు అవుతారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ సన్యాసినాయుడు ఎస్సై షణ్ముఖరావు, రెవెన్యూ శాఖ మరియు అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

వరి రైతులు జాగ్రత్తలు పాటించండి

మండల వ్యవసాయ అధికారి మధుసూదన్‌రావు

విశాలాంధ్ర - జీకే వీధి : మండలంలోనీ వరి రైతుల ముమ్మరంగా పొలాల లోని వరి కోతలు కోస్తున్నారు. వాతావరణ మార్పు పరిస్థితులు మేఘవృతం కావడంతో వరి రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు అన్నారు గిరిజన రైతులకు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా పంటపొలాలో రైతులు వరిచేను కోసివారివద్దకు వెళ్లి రైతులకు వరిపంట కొడవలతో కోసే విధానం పంట కోత ప్రయోగం పరిశీలించి సూచనలు చేశారు.వరి పంట కొడవలితో కోసేటప్పుడు వరి ధాన్యం భూమి మీద రాలకుండా పంట కోత విధానం, మెలకువలు రైతులకు ఆయన సూచించారు. వరి రైతులు వాతావరణ మార్పులు చూసుకుంటూ వరి పంట కోతలు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.వరికుప్పలు వేసినప్పుడు ముందు జాగ్రత్తగా ప్రభావంతో తార్పల్లి కవర్లు వేసుకోవాలని తెలిపారు.

పాత కక్షల వివాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - బెలగాం : పాత కక్షలను మనసులో పెట్టుకొని వ్యక్తిని గాయపరచిన సంఘటన చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొమరాడ మండలం పరశురాంపురం గ్రామానికి చెందిన అధికారి వేణుగోపాలరావు ఆదివారం ఊరిలో జరిగిన ఒక వర్ధంతి భోజనాల తర్వాత పైల శ్రీరామ్మూర్తి కళ్ళం వద్ద ఊరి పెద్దలు అందరూ మాట్లాడుతూ ఉండగా రఘుమండ అప్పలనాయుడు వచ్చి పాత కక్షలను మనసులో పెట్టుకుని వేణుగోపాలరావుతో గొడవ పడ్డాడు. పెద్దలు ఇద్దరికి సర్దిచెప్పి పంపివేయగా కొద్దిసేపటి తర్వాత అప్పలనాయుడు తువ్వాలిలో రాయి చుట్టుకొని వచ్చి వేణుగోపాలరావును కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం రక్తస్రావం తగ్గక పోవడంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకుని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు ఎఎస్ఐ నిమ్మకాయల భాస్కరరావు తెలిపారు.

సంక్షేమ ఫలాల కోసం ఆధార్ లింక్ తప్పనిసరి : ఎంపీడీవో రామకృష్ణ

విశాలాంధ్ర - గంగవరం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు అందించే సంక్షేమ ఫలాలు నేరుగా అందాలంటే బ్యాంక్ ఖాతా ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ఎంపీడీవో పిజి రామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని ఆమదాలబంద లో పోస్టల్ శాఖ చేపట్టిన బ్యాంక్ ఖాతాల ప్రారంభం ఎన్పిసిఐఎల్ లింక్ ప్రత్యేక శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బ్యాంకు ఖాతాలు ఉన్న లబ్దిదారులు ఆధార్ అనుసంధానం స్టేటస్ ను చెక్ చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతాలేని వారందరూ గ్రామాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాల్లో ఎకౌంట్లో ప్రారంభించుకోవాలని సూచించారు. ఆయన వెంట ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణస్వామి, పోస్టల్ సిబ్బంది ఉన్నారు.

రెండు రోజుల్లో అపార్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలో రెండు రోజుల్లోగా అపార్ పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారి- 1 ధనుకొండ గౌరునాయుడు అన్నారు. కళాశాలల ప్రిన్సిపాల్లు, పాఠశాలల ప్రధానో పాధ్యా యులు గుర్తించాల,,న్నారు. సోమవారం ఆయన చిన మేరంగి గవర్నమెంట్ జూనియర్ కళాశాల సందర్శించారు. ఈకళాశాలలో 283 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉంటే ఇంతవరకు 167 మంది విద్యార్థుల డేటాను అపార్ లోపొందుపరిచినట్లు తెలిపారు. మిగిలిన విద్యార్థుల డేటాను అపార్‌లో పొందు పరచాలని ప్రిన్సిపాల్ సవరపు రవణను కోరారు. ఒకే దేశం ఒకే విద్యార్థికింద విద్యార్థులకు డిజిటల్ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈయన వెంట సిఆర్పిలు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్య పంటలను వినియోగించండి

విశాలాంధ్ర - పాచిపెంట : మండల కేంద్ర మైన పాచిపెంట వ్యవసాయ కార్యాలయం వద్ద ఎలాంటి రసాయన ఎరువులు వాడని ప్రకృతి సేద్య పంట లను ప్రతి సోమవారం పాచిపెంట వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద ఎలాంటి రసాయనాలు ఎరువులు వాడని ప్రకృతి సేద్యంతో పండించిన పంటలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయాధికారి కే తిరుపతిరావు అన్నారు. ఆకుకూరలు కాయగూరలు కొర్రలు సామలు వంటి చిరుధాన్యాలు నల్లబియ్యం పురాతన బాస్మతి రకం బియ్యం ప్రతి సోమవారము అందు బాటులో ఉంటాయని కోరారు. ఎలాంటి రసాయనాలు వాడని ఆహార పదార్థాలను ఉద్యోగులు రైతులు వ్యాపారులు ఉపయోగించుకోవాలని తెలిపారు ప్రతి సోమవారం అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఆరోగ్య కేంద్రాలు తనిఖీ..

విశాలాంధ్ర - వీరఘట్టం : వీరఘట్టం.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాయింట్ డైరెక్టర్ పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారిని,మరియు స్టేట్ మలేరియా కన్సల్టెంట్ శ్రీకాంత్ సోమవారం తనిఖీలు చేశారు, వారు పిహెచ్సి రికార్డులను లేబరేటరీని డెలివరీ రూముని పరిశీలన చేశారు దీనితోపాటు ఫీల్డ్ స్టాఫ్ ఎంతమంది ఉన్నారు.ఎన్ని మలేరియా మరియు డెంగ్యూ టెస్ట్ లు ఎన్ని అవుతున్నాయి ఆరా తీశారు ఫ్ డి ఫ్ ప్రోగ్రాం కూడా విజిట్ చేశారు.రోగులకు పొందుతున్న సేవలు పై సమీక్ష నిర్వహించారు హాజరు పట్టికలను పరిశీలించారు రోగులకు అందిస్తున్నటువంటి సేవలు పై అలసత్వం చేయవద్దని సూచించారు.

ప్రజాపోరు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా రేకపల్లి గ్రామంలో సిపిఎం కార్యకర్తలుసమావేశం, సోమ వారంనిర్వహించారు. ఆ పార్టీ నాయకులు పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని తక్షణమే నిత్యవసరదారులు తగ్గించాలని విద్యుత్ ఛార్జీలు తగ్గించి స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలని అదేవిధంగా విఆర్.పురం మండలంలో పోలవరం నిర్వాసితుల కు ఆర్ అండర్ ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 14వ తారీఖున స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయంలో జరిగే ధర్నాకు ప్రజానికం అందరు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామ్ మూర్తి, శ్రీరపు తాతబాబు,శాఖా కార్యదర్శి వేటగాని సూరి, నాగేశ్వరరావు, గణపతి, నరేష్, వెంకన్నబాబు, వినోద్, చిన్న సత్తిబాబు, పోసి, రవి, రాజు, కల్లి రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పడాంగ్, ఫు క్వోక్, షాంటోలకు స్కూట్ సేవలో విస్తరణ

విశాలాంధ్ర - పాడేరు : సింగపూర్ ఎయిర్‌లైన్స్ (ఎస్ఐఎ) యొక్క తక్కువ-ధర అనుబంధ సంస్థ అయిన స్కూట్ ఈ రోజు వియత్నాంలోని ఫు క్వోక్, ఇండోనేషియాలోని పడాంగ్ మరియు చైనాలోని షాంటోకు మూడు కొత్త విమాన సేవలను ప్రారంభించి నట్లు ప్రకటించింది. ఫు క్వాక్ , పడాంగ్‌లకు విమానాలు వరుసగా 20 డిసెంబర్ 2024 మరియు 6 జనవరి 2025న ప్రారంభమవుతాయని స్కూట్ ప్రతినిధి చెప్పారు. ఎంబ్రేయర్ ఈ 190 ఈ2 విమానంలో నడపబడతాయన్నారు. షాంటోకి విమానాలు 16 జనవరి 2025న ఎయిర్‌బస్ ఏ 320 ఫ్యామిలీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో ప్రారంభమవుతాయన్నారు. వియత్నాంలో ఫు క్వోక్ కి స్కూట్ వారానికి మూడుసార్లు, 25 జనవరి 2025 నుండి మరో రెండు వారపు విమానాలు, పడాంగ్, చైనాలోని షాంటో కి స్కూట్ వారానికి మూడు సార్లు విమానాలను నడుపుతుందన్నారు.

వైభవంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ గ్రామంలో సోమవారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణంను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్థానిక బాలభక్త భజన బృందం వారు హరిభజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సద్గురువర్యులు గొర్లె రామయ్యస్వామి, కీ.శే.సద్గురు గొరగలి కాంతానందస్వాముల వారి ధర్మపత్ని గొరగలి లక్ష్మి, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ గొర్లె గణేశ్వరరాజు, ఫారెస్ట్ సెక్షన్ అధికారి పుడిగి వివేకనందరావు, మండల కన్వీనర్ కొర్ర రాము, వనవాసి మండల ప్రముఖ్ ఆదారి సుహాసిని, భక్తులు యశోద, ఉమామహేశ్వరి, సర్వేశ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ఆసుపత్రి పరిశీలించిన వైద్య బృందం

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రాలను కమీషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విజయవాడ వైద్య బృందం పరిశీలించింది. సోమవారం స్టేట్ యూనిసెఫ్ డాక్టర్ విక్రమ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గల మందులు, బ్లడ్ బ్యాంక్, ఆక్సిజన్ ప్లాంట్, వార్డ్ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను సూపరింటెంట్ డాక్టర్ శోభారాణి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎస్ఎన్సియు పరిశీలించి చిన్నారుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్,డాక్టర్ సునీల్ కుమార్,హెల్త్ సూపర్వైజర్ జయ గౌడు తదితరులు పాల్గొన్నారు.

మొండెం ఖల్ లోనూ : ఆరోగ్య సేవలు మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర స్థాయి అధికారుల బృందం పర్యటన లో భాగంగా రాష్ట్రస్థాయి అధికారులు మండలంలోని మొండెంఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్నిస్టేట్ టీమ్ డాక్టర్ రమాదేవి, మరియు కన్సల్టెంట్ వాసు బాబు పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, మందులు, పరికరాలు, సిబ్బంది సమర్థత వంటి అంశాలను పరిశీలించి, అవసరమైన మెరుగుదలకు సంబంధించిన తగు సూచనలు ఇచ్చారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ వెంకటహర్ష ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

భగవాన్ బీర్సా ముండా ఉత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : ఈ నెల 15వ తారీఖున అనగా శుక్రవారం గుమ్మలక్ష్మీపురం లో జరగబోయే భగవాన్ బీర్సా ముండా 150 జయంతి ఉత్సవాలకు సంబంధించి నిర్వహణ కమిటీ వాళ్ల ఈరోజు మధ్యాహ్న ఎల్విన్ పేటలో ఉన్న బాయ్స్ కాలేజ్ హాస్టల్ నందు పత్రికా సమావేశం నిర్వహించబడం జరిగింది. ఈ ఉత్సవాలకి అధిక సంఖ్యలో ఆదివాసి ప్రజలందరూ పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు పిలుపునిచ్చారు. అదే రోజు ఆదివాసీలు హక్కులు, చట్టాలు కోసం అవగాహన ప్రసంగాలు కూడా ప్రముఖులతో ఇవ్వడం జరుగుతుంది. ప్రతి గ్రామం నుండి ఆదివాసి యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధోని సురేష్ పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాల్ని ప్రతిబింబ చేసేలా ప్రతి ఒక్కరు కూడా పాల్గొనాలని కోరడం జరిగింది. మన సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి తెలిసే విధంగా మన ఆవేదన తెలియజేయడం కోసం ప్రతి ఒక్కరూ కూడా ఈ యొక్క జయంతి ఉత్సవాలకి హాజరవుతారని నిర్వహణ కమిటీ వాళు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దోను సురేష్, ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఐ.రామకృష్ణారావు, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా సహాయ కార్యదర్శి యు.తిరుపతి పాల్గొన్నారు.

పోడు వ్యవసాయం చేస్తున్న తమ భూములకు పట్టాలివ్వాలి

విశాలాంధ్ర - బెలగాం : పోడు వ్యవసాయం చేస్తున్న తమ భూములకు పట్టాలివ్వాలని కోరుతూ మక్కువ మండలం డి. శిర్లాం పంచాయతీ మెట్టలోవర ఖండి గ్రామ ప్రజలు ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం (ఎఐకెఎంకెఎస్-అనుబంధం) ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మక్కువ మండలం డి. శిర్లాం పంచాయతీ మెట్టలోవర ఖండి గ్రామంలో గత 25 సంవత్సరాల నుంచి సుమారు 80 ఎకరాల పోడు భూమిని సాగు చేసుకుంటున్నామని ఆ భూములకు పట్టాల కోసం ఇదివరకు దరఖాస్తులు చేసుకొని ఉన్నామన్నారు. రీ సర్వే సమయంలో సర్వే కూడా నిర్వహించారని, అయిననూ మా భూములకు ఇప్పటివరకు పట్టాలు మంజూరు చెయ్యలేదని కావున మాయందు దయతలచి మేము సాగు చేసుకొంటున్న 80ఎకరాలు పోడు భూమికి గాను పట్టాలు ఇప్పించవలసినదిగా కోరుచున్నామన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పి. శ్రీను నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు పి. అసిరి పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ప్రతినిధులపై వేధింపులు తగవు

విశాలాంధ్ర - అనంతగిరి : రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియా ప్రతినిధులపై అక్రమ కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగలదని అనంతగిరి వైఎస్ఆర్సిపి ప్రతినిధులు సోమ వారం అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎంపిటిసిలు మితుల, సిరగం అశోక్, సర్పంచ్‌లు సేంబి సన్యాసిరావు, జన్ని అప్పారావులతోపాటు పార్టీ ఉపాధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు శెట్టి ఆనంద్,ప్రధాన కార్యదర్శి డేనియల్, వెంగడ సూపర్ సర్పంచ్ బుట్టన్న సీనియర్ నాయకులు బాడం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం విమర్శలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి తప్ప సోషల్ మీడియాపై అక్రమ కేసులు బనాయించి వారిని బెదిరింపులకు గురి చేయడం సరికాదని హితవు పలికారు.అక్రమ కేసులు భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్రతినిధులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పార్టీ ఎల్లవేళలా వారికి అండదండగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అబద్దాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వారి తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతామని స్పష్టం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా నియమించబడిన కిడారి శ్రావణ్ కుమార్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ రావు నాకు రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ ను ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని జీసీసిని మరింతగా అభివృద్ధి చేయడాని కృషి చేస్తానని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.